వసంతకుసుమాకరం
ఆక్సిట్రేడ్ ఏజన్సీస్
P.B.No.116, విజయవాడ-1. ఫోన్: 74157

ఉదయం ...
విజయవాడ
ఆదివారం
19-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 47
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆల్పిన్స్ రిఫ్రిజిరేటర్స్,
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H. O.) లక్ష్మీపేట, విజయవాడ—10.
బ్రాంచీలు: నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు.

'ఢిల్లీలో సంఘటనలు! మృతుల సంఖ్య 10 కి పెరుగుదల —' 'మరి ధరలు సిమ్మెలు యిలా పెరిగి పోతున్నాయ్ ! వాటితో పాటే యివీ !'

భారత్ చే భూగర్భంలో అణుశక్తి ప్రయోగ పరీక్ష

న్యూఢిల్లీ, మే 18 : భారత ప్రభుత్వ అణుశక్తి సంఘంవారు తాము శాంతియుతంగా వినియోగించడానికి ఉద్దేశించిన అణుశక్తి ప్రయోగ పరీక్ష జరిపినట్లు ప్రకటించారు. ఇది నూరు మీటర్లు మించిన లోతులో ఈ ప్రయోగం జరిగినట్లుగా వారు వివరించారు.

అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించే కార్యక్రమంలో భాగంగా, భారత ప్రభుత్వంవారు ఇందుకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంలో అందులోను అణుశక్తిని గనుల త్రవ్వకంలోను, పట్టి త్రవ్వకంలోను వినియోగించే పద్ధతులను కనుగొనడానికి ఈ ప్రయోగం జరిపారు.

అణ్వస్త్రాలను తయారుచేసే ఉద్దేశం తమకు లేదని, అణుశక్తిని సైనికంగా వినియోగించడాన్ని తాము గట్టిగా వ్యతిరేకిస్తున్నామని కూడా అణుశక్తి సంఘంవారు స్పష్టం చేశారు.

ఈ పరీక్ష ఎప్పుడు జరిగిందీ వెంటనే అధికారపూర్వకంగా తెలియలేదు కాని కొన్ని సూచనలను బట్టి ఈ ప్రయోగం మొన్న గురువారంనాడు భారత కాలమానం ప్రకారం ఉదయం 8.37 గంటలకు బహుశా రాజస్థాన్ ప్రాంతంలో జరిగి ఉండవచ్చునని భావించబడుతోంది.

అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధం కాదు

అణుశక్తి సంఘం జరిపిన అణుశక్తి పరీక్ష గనుల త్రవ్వకం, పట్టి త్రవ్వకం వంటి శాంతియుత ప్రయోజనాలను ఉద్దేశించినదే. భారత దేశం పార్టీగాఉన్న అంతర్జాతీయ ఒప్పందాలకు ఈ ప్రయోగం ఎంతమాత్రం విరుద్ధం కాదు.

ఒక్క 1963 పాక్షిక ప్రయోగ నిషేధ ఒప్పందానికి మాత్రమే భారతదేశం పార్టీగా ఉంది. దీనిప్రకారం అణ్వస్త్రాలను వాతావరణంలోగాని, అంతరిక్షంలోను, జలాల అడుగు భాగానగాని పరీక్షించకూడదు. భూగర్భంలో జరిపే ప్రయోగాలను ఈ ఒప్పందం నిషేధించడం లేదు. పైగా ఈ ఒప్పందంలో శాంతియుత ప్రయోజనాలకోసం జరిపే పరీక్షల ప్రసక్తేలేదు.

1968 అణ్వస్త్రాల తరువారీ నిషేధ ఒప్పందానికి భారతదేశం పార్టీకాదు. ఈ ఒప్పందాన్ని భారతదేశం వ్యతిరేకించింది. ఈ ఒప్పందం ప్రపంచాన్ని అణ్వస్త్ర దేశాలు, అణ్వస్త్ర రహిత దేశాలు అని రెండుగా విభజించి అణ్వస్త్ర దేశాలపై నిర్బంధాలు విధించకుండా అణ్వస్త్ర రహిత దేశాలపై నిర్బంధాలు విధిస్తున్నారని భారతదేశం వాదిస్తోంది. అయితే అణుశక్తిని సైనికంగా వినియోగించడానికి భారతదేశం పూర్తిగా వ్యతిరేకి ఇదే భారతదేశం విధానం కూడా.

పాకిస్తాన్ ఆందోళన

భారతదేశం జరిపిన అణుశక్తి పరీక్షను గురించి పాకిస్తాను ఈ మధ్యాహ్నం 1—30 ఉర్దూ వార్తలలోను 1—55 ఇంగ్లీషు వార్తలలోను ఎలాంటి వ్యాఖ్యానం లేకుండా ప్రసారం చేసింది.

అయితే అణుశక్తిని సైనిక ప్రయోజనాలకు వినియోగించే ఉద్దేశం భారత దేశానికి ఎంత మాత్రం లేదని భారత అణ్వస్త్ర సంఘం అధికారయుతంగా చేసిన ప్రకటనను ఈ ప్రసారాలలో ప్రస్తావించలేదు.

పాకిస్తాను రేడియో తన ప్రసారాలలో ఇలా పేర్కొంది: "భారతదేశం అణుశక్తి పరీక్ష జరిపింది. ఈ పరీక్ష భూగర్భంలో వందకు పైగా కిలోమీటర్ల లోతులో జరిపింది. కేంద్ర మంత్రివర్గం నేటి ఉదయం ఢిల్లీలో సమావేశమైన తర్వాత భారత అణుశక్తి సంఘం ఈ పరీక్షను గురించి ప్రకటన చేసింది."

అణుశక్తి ప్రయోగ పరీక్షను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి ఉదయం కేంద్ర మంత్రివర్గానికి తెలియజేశారు.

భారత్—బంగ్లాదేశ్ సంయుక్త ప్రకటనపై సంతకాలు చేస్తున్న ఉభయ దేశాల ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధి, షేక్ ముజిబుర్ రహమాన్, వారి మంత్రులు—ఉద్యోగులు.

బంగ్లాకు భారత్ సహాయం: రు. 69 కోట్లు

న్యూఢిల్లీ, మే 18 : బంగ్లాదేశ్‌కు భారత దేశం కొత్తగా రు. 69 కోట్ల ఋణాలు యిస్తోంది. రు. 41 కోట్ల మేరకు మొన్న సంతకాలు జరిగిన మూడు ఋణాల ఒప్పందాలు కూడా ఈ మొత్తంలో ఉన్నాయి.

మొత్తం సహాయంలో, భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకునుంచి రు. 48 కోట్లు, బంగ్లాదేశ్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం నుంచి రు. 21 కోట్లు అభిస్తాయి.

ఈ రు. 69 కోట్లు మొత్తాన్ని బంగ్లాదేశ్ 74—75 లో పూర్తిగా వినియోగించుకోవచ్చు. ప్రాజెక్టు ఋణాలు తీసుకోవడానికి సాధారణంగా కొంతవ్యవధిపడుతుంది.

—:o:—

అణుశక్తి పరీక్ష : వివిధ దేశాలకు వివరణ

న్యూఢిల్లీ, మే 18 : భారతదేశ తొలి అణుశక్తి ప్రయోగపరీక్షను గురించి ఢిల్లీలోని అగ్రరాజ్యాల రాయబారులకు విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్ నేటి మధ్యాహ్నం అధికారపూర్వకంగా తెలియజేశారు.

శ్రీమతి గాంధి యీ వార్తను మొదట కేంద్రమంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘానికి, ఆ తర్వాత మంత్రి వర్గానికి తెలియజేశారు.

మంత్రివర్గ ప్రత్యేక సమావేశాన్ని బహుశ ఇందుకే సమే ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

మంత్రివర్గ సమావేశానికి ముందు ఈ వార్తను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని ప్రధానమంత్రి కలిసికొని, ఈ వార్తను తెలియజేశారు.

—:o:—

తిరుపతి యూనివర్శిటీ పరీక్షలు వాయిదా

తిరుపతి, మే 18: శ్రీ-వెంకటేశ్వరవిశ్వ విద్యాలయం వారు నేడొక ప్రకటనద్వారా మే నెల 4 వ వారంనుంచి ప్రారంభం కావలసిన తమ పరీక్షలన్నీ వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పరీక్షలు జూన్ 10 నుంచి ప్రారంభమై జూలై ఒకటికి పూర్తి కాగల పని కూడా వివరించారు.

బీహార్ ముఖ్యమంత్రి గఫూర్‌ను తొలగించే చర్యలకు కాంగ్రెస్ హైకమాండ్ విముఖత

న్యూఢిల్లీ, మే 18 : బీహార్‌లో గఫూర్ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి జరిగే ఎలాంటి ప్రయత్నాన్ని అయినా వ్యతిరేకించాలని కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నిర్ణయించుకుంది. ముఖ్యమంత్రి శ్రీ గఫూర్, బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ సీతారాం కేసరి విడివిడిగా ఆయన కలుసుకున్నప్పుడు అధిష్ఠానవర్గం వైఖరిని ప్రధాని వివరించినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మతోను, దేశీయాంగమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌తోను సంప్రదింపుల అనంతరం, ఈనెల 20 వ పాట్నాలో జరగబోయే శాసన సభ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిరవధికంగా వాయిదావేయవలసిందని పార్టీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సమావేశం శ్రీ గఫూర్‌పై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని చర్చించవలసి ఉంది.

ఇప్పుడానికి కొందరు సీనియర్ కేంద్ర నాయకులు బీహార్ పి. సి. సి. అధ్యక్షుడు డాక్టర్ సీతారామ్‌కేసరి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇది ఇలా ఉండగా, ఈ నెల 20వ జరగబోయేసిద్ధ శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేయవలసిందని బీహార్ కాంగ్రెస్ శాసనసభపార్టీ కార్యదర్శిని ఆదేశించినట్లు, పి.సి.సి.అధ్యక్షుడు శ్రీ సీతారాం కేసరి తెలిపారు.

ముఖ్యమంత్రి విప్ర రాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్‌శర్మలోను, కేంద్ర మంత్రులు శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, శ్రీ ఎల్. ఎన్ మిశ్రాలోను, ఎ. ఐ. సి. సి. కార్యదర్శి శ్రీమతి మరగతం చంద్రశేఖర్‌తోను సంప్రదింపులు జరిపారు.

ఇద్దరు సీనియర్ పోలీసు అధికారులకు సర్వీసును పొడిగిస్తూ శ్రీ గఫూర్ ఉత్తర్వు జారీ చేయడంపై ప్రస్తుత సంక్షోభం ఏర్పడినట్లు కనిపిస్తుంది. ఈ చర్య మంత్రివర్గ పక్ష నాయకుడైన డాక్టర్ జగన్నాథ్ మిశ్రాతో సహా సలహాదారు ముఖ్యమంత్రి మద్దతు దార్లు కోపానికి కారణమయింది.

మంత్రివర్గంలో తమ వారిని చేర్చుకోనందుపై చేస్తున్న బాహ్యంవల్ల అసమ్మతి వర్గం వారు ఇదివరకే ముఖ్యమంత్రిపై ఆగ్రహంతో ఉన్నారు. మంత్రి వర్గాన్ని విస్తరణ చేయవలసిందిగా అధిష్ఠాన వర్గం కొంతకాలం క్రితమెహెచ్చరించినప్పటికీ,ఇందుకు శ్రీ గఫూర్ ఇష్టంగా లేరని అసమ్మతి వర్గాలవారు భావిస్తున్నారు.

శ్రీ గఫూర్‌ను నాయకత్వంనుంచి తొలగించడానికి అసమ్మతి వర్గంవారు, మంత్రివర్గ పక్షంవారు ఇప్పుడు చేతులు కలుపుతున్నట్లు కనిపిస్తూంది.

రాజీనామాకు గఫూర్ సంసిద్ధత

న్యూఢిల్లీ, మే, 18 : గత కొద్ది వారాలలో పార్టీలో పర్యవసించిన పరిణామాల దృష్ట్యా, తనకు పదవిలో కొనసాగడం ఇష్టం లేదని బీహార్ ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ గఫూర్ కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి చెప్పినట్లు తెలుస్తోంది.

పార్టీ నాయకత్వంలో మార్పును గురించి చర్చించేందుకు పాట్నాలో ఈ నెల 20వ శాసన సభ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరపాలని కొందరు సభ్యులు రిట్విజిషన్ నోటీసు ఇచ్చారు. అయితే పాత్ర కుదర్చడానికి రిట్విజిషన్ సమావేశాన్ని వాయిదా వేయడానికి అంగీకరించవలసిందని పార్టీ వారికి నచ్చజెప్పడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ దయాల్ శర్మ ఈ నెల 18 న పాట్నాలో జరగవలసిన శాసన సభ కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిరవధికంగా వాయిదావేయవలసిందని పార్టీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ సమావేశం శ్రీ గఫూర్‌పై విశ్వాస రాహిత్య తీర్మానాన్ని చర్చించవలసి ఉంది.

లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ అక్కౌంటెంట్ అరెస్టు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మే 18 : లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థలో కాషియర్ అక్కౌంటెంట్‌గా పనిచేస్తున్న శ్రీ ఎస్. సాయిబాబా రిజిస్టర్లలో ఎంతో జాగ్రత్తగా తప్పు ఎంట్రీలువేసి, రు. 30వేల మేరకు డబ్బు కాజేశాడన్న ఆరోపణపై పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రషీదుద్దీన్ ఈనెల 13 న అరెస్టుచేశారు. ఆయన తన ఆచాయాన్ని మించి విలాస జీవితం గడుపుతున్నాడు. డిప్యూటీ కమిషనర్ శ్రీ సి. జగన్మోహన్ ఆధ్వర్యంలో దర్యాప్తు సాగుతోంది.

పైప్ రైటర్ల దొంగతనం

గాంధిభవన్, లక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం, ఎల్. బి. సి. ఆఫీసులలోనుంచి పైపురైటర్ల దొంగతనం విపరీతంగా జరుగుతోందని, పోలీసులు నేడు చేసిన ప్రకటనా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దొంగతనాలపై దర్యాప్తుకు ప్రత్యేక బృందానికి అప్పగించారు. ఈ సంబంధంగా కె. ఎస్. ప్రకాష్ 24 అనే పాతనేరస్థుని ఇన్‌స్పెక్టర్ శ్రీ మాలిక్ అజీజుల్ హస్సేన్‌ఖాన్ అరెస్టు చేశారు. అతడు చెప్పినదాన్నిబట్టి ఇంతవరకు మూడు పైపురైటర్లు దొరికాయి. ఇంకా దర్యాప్తు సాగుతోంది.

కేంద్ర విశ్వవిద్యాలయం : పి. సి. సి. అభ్యర్థన

హైదరాబాదు, మే 18 : కేంద్ర విశ్వవిద్యాలయాన్ని వెంటనే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆరుసూత్రాల సభకం రూపొందించే తరుణంలో యిప్పటివున్న ఆర్థిక సహాయంరాష్ట్ర ప్రభుత్వానికి బాగా యివ్వాలని కూడా కోరుతూ తీర్మానం చేశారు.

అవినీతి ఆరోపణల దర్యాప్తుకు కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సంఘం

న్యూఢిల్లీ, మే 18: కాంగ్రెస్ అధ్యక్షుడు దేవకాంత్ బరువా, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిలో సంప్రతించినమీదట పార్టీ సభ్యుల మీద వదపులో వున్న వారితో బటు వచ్చే అవినీతి ఆరోపణల దర్యాప్తుకు మొగ్గురు సభ్యులతో కూడిన ఒక సంఘాన్ని నియమించారు.

వారి పేర్లు ఇవి: కేంద్ర మంత్రులు శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ నాథ్. ఆర్. గోఖలే బొంబాయి హైకోర్టు మాజీ— జడ్జి కూడా

కొందరు మాజీ మంత్రులు ఇప్పటి మంత్రులుపై వచ్చిన అవినీతి ఆరోపణలు పార్టీ అధ్యక్షుడికి పంపారు. వీటిని కూడా ఈ సంఘం పరిశీలనకు పంపుతారు.

పార్టీ సభ్యుల మీద,ముఖ్యంగా పదవులో వున్న వారి మీద వచ్చే అవినీతి ఆరోపణల దర్యాప్తునకు తగిన యంత్రాంగం పుండాలన్న విషయం కాంగ్రెస్ కార్యవర్గం కిందటి సమావేశంలో పరిశీలనకు వచ్చింది. తగిన చర్యలు తీసుకొనడానికి కాంగ్రెస్ అధ్యక్షుడికి అధికారమిచ్చారు. ఆ ప్రకారం డాక్టర్ శర్మ ఇప్పుడీ సంఘాన్ని నియమిస్తూ ఇకనైనా పార్టీ సభ్యులు అవినీతి ఆరోపణలు —ప్రత్యారోపణలలో పత్రికలకు ఎక్కకుండా వుంటారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాజీనామాకు గఫూర్ సంసిద్ధత

న్యూఢిల్లీ, మే 18: మహారాష్ట్ర—కేరళ—ఆగ్నేయ సర్కిళ్లలో మినహా మిగిలిన చోట్లకు రిజిస్టర్డు పార్సిళ్లు, ప్యాకెట్లు, వి. పి. — ఖర్చార్ చేసిన వి మినహా బుకింగ్ ఇకనుంచి ఉచితంగుండని తంతి—తపాలా బోర్డు వారు ప్రకటించారు.

ఆగ్నేయ సర్కిల్‌లో అరుణాచల్ ప్రదేశ్ నాగాలాండు, మేఘాలయ, అస్సాం, త్రిపుర, మణిపూర్, మిజోరాంలు వున్నాయి.

రిజిస్టరు కాని రెండవ తరగతి తపాలాలు పోస్టు చేయడం మీద వున్న నిషేధాలను కూడా దేశ వ్యాపితంగా లక్షణం ఎత్తి వేశారు.

వేతనాల పరిశీలక కమీషనర్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 18: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేతనాల పరిశీలక కమీషనర్‌గా శ్రీ ఆర్. ప్రసాద్ (రిటైర్డ్ ఐ. సి. ఎస్. ఉద్యోగి) ను నియమించింది. ఆయన కేంద్ర ములో కంపెనీ లా శాఖ కార్యదర్శిగా రిటైర్ అయినారు.

ఈ కమీషనర్ పరిశీలనాంశాలు ఇవి: 1. 1973 డిశంబరులో పెంచిన డి. ఎ. ను దృష్టిలో వుంచుకుని కొత్త డి. ఎ. వేతనాల వ్యవస్థను కనుగొనడం. 2. పూర్వపువేతనాల రివిజన్‌లో వచ్చిన లోపాల పరిశీలన. 3. వానిని తొలగించడానికి అనువైన సూచనలు.

వారు ఆరు నెలలో నివేదిక సమర్పించవలసివుంది.

వనస్పతి ధరలపై కంట్రోల్ తొలగింపు

న్యూఢిల్లీ, మే 18 : వనస్పతి ధరలపై కంట్రోలు తొలగింపు ఈ నెలాఖరున జరుగనుందని బాధిస్తున్నారు. ఇలా జరిగినప్పుడు ఇప్పటి కంట్రోలుధరలకంటే కిలోగ్రాముకు రు. 3—4ల వరకు ధర పెరగవచ్చునని పారిశ్రామిక వర్గాలవల్ల తెలుస్తున్నది.

అయితే వనస్పతి కొరత వల్ల చీకటి వ్యాపారం జోరుగా జరుగుతున్నందున కిలోగ్రాం ధర రు 5—6 పెచ్చుగా వుంటున్నందున, ధరలపై కంట్రోల్ తొలగింపు అనంతరం బహిరంగ మార్కెట్‌లో పెరిగే ధర ఇప్పుడు వాడకందార్లు చాటుగా చెల్లిస్తున్న దాని కంటె తక్కువగా వుంటుందంటున్నారు.

కంట్రోలు తొలగించిన వెంటనే పెరిగే రు 3—4 ల రేటు తాత్కాలికమని, రెండు లేక నాలుగు వారాలలో అనేక కారణాల వల్ల కిలో ధర ఒకటి ఒకటిన్నర రూపాయికి తగ్గి అక్కడ స్థిరపడి పోగలదని చెబుతున్నారు.

వనస్పతి ధర చిల్లర అమ్మకం ఉత్తరాదిని ఒక కిలో రు. 8 లకు తక్కువగాను రెండు కె.జి.ల టిన్ను రు 19. 33 లుగా టిన్ను ధర సుంకాలు చేర్చివుంది.

ధరలపైన కంట్రోలు ఎత్తివేయడంతో వనస్పతి సప్లయిలు సాధ్యం కూడా మెరుగుపడగలదని భావిస్తున్నారు. బాజారులో మంచి పరాలు కురిసి నిల్వఉన్న సహాన గింజలు మార్కెట్టులోకి వస్తే పరిస్థితి ఇంకా మెరుగుపడవచ్చునని భావిస్తున్నారు,

నూనె గింజల ధర లనేవి వనస్పతి రేటు పెరుగుదలకు కీలక మని వివరిస్తున్నారు. శాకతైలాల ధర ప్రస్తుతం టన్నుకు రు 8500 రు 9000 గా ఉంది. ధరల కంట్రోల్ ఎత్తివేసినప్పుడు చాక రేట్లకు ఇచ్చే విదేశాక తైలాల సప్లయిని ఈ పరిస్థితికు నిలుపు చేస్తారు. ఇందువల్లకూడా కంట్రోల్ ఎత్తివేసిన వెంటనే ధరల పెరుగుదల కొంతవరకు సంభవమనుట, పోలీ రిఫైనరీలు, బొగ్గు, ఫర్నేస్ ఆయిల్, టిన్నులు, విద్యుత్ రేట్లు, రవాణా చార్జీలు పెరుగుదల కూడా రేట్లు హెచ్చుదానికి కారణం అవుతున్నది. ఇప్పటి వనస్పతి రేట్లు 1968 నాటి ధర పరల ప్రకారం నిర్ణయమైనాయి. ఇప్పటి ధరపరల ప్రకారం కొత్త రేట్లు స్థిరపడగలవని పారిశ్రామిక వర్గాలు భావిస్తున్నవి.

—:o:—

శ్రీ రామచంద్రారెడ్డి ఆరోగ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 18 : ఆర్థికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి రేపు రాత్రికి ఇక్కడకు రాగలరని కర్నూలు నుంచి ఇక్కడకు వచ్చిన వర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

ఆయన నిన్న అనంతపురంనుంచి కర్నూలు వచ్చినప్పుడు ప్రభుత్వ అతిథి గృహంలో వారికి గుండెనొప్పి వచ్చింది. కర్నూలు వైద్యులకు తోడు విన్న సాయంత్రం ఇక్కడనుంచి ఇద్దరు వైద్యులు వెళ్లారు. నేడు ఆయన పరిస్థితి మెరుగుగా వుందని, రేపు ఇక్కడికి రాగలరని కర్నూలు ప్రభుత్వ అతిథిగృహంలోనే వారు వున్నారని వారి కార్యాలయం ద్వారా తెలుస్తున్నది.

ఒక వారం రోజులు వారు విశ్రాంతి తీసుకోవాలని కూడా వైద్యులు చెప్పారు.



గుజరాత్‌లో ప్రాంతీయ సైన్యం ఉపసంహరణ

అహమ్మదాబాదు, మే 18 : రైల్వే సమ్మె హఠాత్తుగా ప్రారంభమైన నాటి నుంచి గుజరాత్‌లో ప్రాంతీయ సైన్యాన్ని రైల్వే అధికారులు సహాయంగా తీసుకొన్నారు. కాని నేటి నుంచి దానిని పూర్తిగా ఉపసంహరిస్తూన్నట్లు పశ్చిమ రైల్వే అధికారులు ప్రకటించారు.

గుజరాత్‌లో రైల్వేల పరిస్థితి మామూలు దశకు రావడంతో ఈ నిర్ణయం జరిగిందన్నారు.

రైల్వే స్కూలులో శిక్షణ పొందుతున్న వారిని కూడా వినియోగించుకున్నారు. ఇప్పుడు వారిని కూడా స్వస్థలాలకు పంపివేశామన్నారు.

—:o:—

ఉత్తర రైల్వే మజ్దూర్ సంఘం సమ్మె విరమణ

న్యూఢిల్లీ, మే 18 : ఉత్తర రైల్వే షంటింగ్— డ్రైవర్ మజ్దూర్ సంఘం వారు రైల్వే సిబ్బంది పోరాట సమన్వయ సంఘంలో భాగస్వాములు. సమ్మెకు నోటీసు ఇచ్చినవారు సమ్మె నోటీసును ఉపసంహరించుకున్నట్లు సత్రిలా ప్రకటించారు. జరిగింది.

తంతి తపాలా వసతులు కొన్ని పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మే 18: మహారాష్ట్ర—కేరళ—ఆగ్నేయ సర్కిల్‌లు మినహా మిగిలిన చోట్లకు రిజిస్టర్డు పార్సిళ్లు, ప్యాకెట్లు, వి. పి. — ఖర్చార్ చేసిన వి మినహా బుకింగ్ ఇకనుంచి ఉచితంగుండని తంతి—తపాలా బోర్డు వారు ప్రకటించారు.

ఆగ్నేయ సర్కిల్‌లో అరుణాచల్ ప్రదేశ్ నాగాలాండు, మేఘాలయ, అస్సాం, త్రిపుర, మణిపూర్, మిజోరాంలు వున్నాయి.

రిజిస్టరు కాని రెండవ తరగతి తపాలాలు పోస్టు చేయడం మీద వున్న నిషేధాలను కూడా దేశ వ్యాపితంగా లక్షణం ఎత్తి వేశారు.

హర్యానా గోధుమలు ఎగుమతి

చండీఘర్, మే 18 : హర్యానా నుంచి గత వారంలో ఎది గోధుమల స్పెషల్ రైళ్లు దేశంలోని వివిధ కొరత ప్రాంతాలకు నిల్చినట్లు రాష్ట్ర ఆహార మంత్రి శ్రీ శ్యామచంద్ వెల్లడించారు. ఇందులో నాలుగు బీహారుకు మూడు ఉత్తరాంచల రెండు బెంగాల్‌కు ఒకటి ఢిల్లీకి వెళ్లాయి.

ఈ నెలాఖరువరకు రోజుకు రెండు గోధుమల స్పెషల్ రైళ్లు దేశంలోని కరువు రాష్ట్రాలకు ఇక్కడ నుంచి వెళ్లగలవని ఆ తరువాత కొత్త కార్యక్రమం రూపొందగలదని కూడా ఆయన వివరించారు.

హర్యానాలో గోధుమలు కొనుగోలు చేయడానికి కేంద్రం అనుమతి పొందిన వారందరూ హర్యానాలో మార్కెటింగ్ సెడరేషన్ ద్వారా రద్దు చేయవలసి వుంటుంది. మార్కెట్టు పోటీని ధరల పెరుగుదలను నివారించడానికి గాను ఈ ఏర్పాటు చేశారు.

10 రోజులలో ఆసుపత్రులలో ఖాళీ పదవులు భర్తీ: మంత్రి శ్రీ రాజమల్లు

విశాఖపట్నం, మే 18: ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 300 పదవులను పది రోజులలో భర్తీ చేస్తారని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కోదాటి రాజమల్లు యిక్కడ పేర్కొన్నారు. 30 మందివిధాన్ పట్టణాలను మినహా యీ భారీలో నియమించబడని ఉండవన్నారు. ఆంధ్ర — తెలంగాణాలలో ఆసుపత్రులు ఒకే పద్ధతి నైపుణ్య విధిత్వ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఆరోగ్య సేవలు ఎధించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన చెప్పారు.

కేంద్ర విశ్వవిద్యాలయం : పి. సి. సి. అభ్యర్థన

హైదరాబాదు, మే 18 : కేంద్ర విశ్వవిద్యాలయాన్ని వెంటనే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఆరుసూత్రాల సభకం రూపొందించే తరుణంలో యిప్పటివున్న ఆర్థిక సహాయంరాష్ట్ర ప్రభుత్వానికి బాగా యివ్వాలని కూడా కోరుతూ తీర్మానం చేశారు.

డిసెంబరు ఆఖరులోగా పురపాలకసంఘాల ఎన్నికలు — ప్రభుత్వ నిర్ణయం

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, మే 18 : 1975 జనవరి 1 వ తేదీనుంచి పనిచేయగలిగే విధంగా ఈ ఏడాది డిశంబరు మాసాంతానికిరాష్ట్రంలో రాజధానినగర పాలక సంఘంతో సహా పురపాలక సంఘాలకు ఎన్నికలు ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నేటి మధ్యాహ్నం దాదాపు మూడుగంటల సేపు కొనసాగిన మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ విషయం పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు. వరుసగా పురపాలక సంఘాలకు సెడ్యూల్డు తరగతులకు చేయవలసిన రిజర్వేషనులుచేస్తూ ఆయేరకు పురపాలక సంఘాల చట్టంలో ఒక సవరణ తీసుకుమని ముఖ్యమంత్రి అన్నారు. పురపాలక సంఘాల అధ్యక్షులను ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకునే ప్రతిపాదనపై ఇంకా నిర్ణయం జరుగలేదని హైదరాబాదునగర మేయరు మాత్రం ప్రత్యక్షంగా ఎన్నుకొబడరని, ప్రస్తుతం పద్ధతే కొనసాగుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

జూలైలో జరిగే శాసన సభ సమావేశంలో పట్టణాభివృద్ధి సంస్థలచట్టం కూడా తేగల మని, వచ్చే జనవరికి అది కూడా పనిచేయడం ప్రారంభిస్తాయని ఆయన విడితం చేశారు.

వ్యవసాయ భూముల గరిష్ట పరిమితి చట్టంలో నిర్దేశించిన పరిమితికిమించి ఉన్న భూములను భూస్వాములు తమంతటతాముగా పేదప్రజలకు పంచడానికి వీలులేదని, ఆభూములకు పరిహారం తీసుకొనకపోయినా ప్రభుత్వం ద్వారానే ఆ పంపిణీ జరగాలనీ శ్రీ వెంగళరావు స్పష్టీకరించారు. పరిహారం కోరినవారు మిగులు భూములను తామే స్వయంగా భూమిలేని వారికి పంచిపెట్టవచ్చునని వచ్చినవార్తలు సరి అయినవి కావని ఆయన ఈ సందర్భంలో అన్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 18 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 101.4 డిగ్రీలు. (ఫారన్‌హీట్).

మా తండ్రిగారు ఎక్స్‌కౌన్సిలర్ మరియు శ్రీ పరమేశ్వరిసిక్చర్ పేలస్ అధినేత
కీ. శే. మళ్ల సూర్యనారాయణ గారు
తే. 13.5.1974ది సోమవారము మధ్యాహ్నం 1.30గం.లకు బంధువులను, ఆత్మీయులను దుఃఖసాగరమున ముంచి స్వర్గస్థులైరి.
పెద్ద కర్మ ది. 29.5.1974 (బుధవారమున)స్వగృహములో జరుపబడును
ఇట్లు కుమారులు,
మళ్ళ వెంకటరమణారావు,
నివాసకంచరపాలెం, విశాఖ—530008

దక్షిణ సర్కారుజిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి
శాసన మండలికి పోటీచేస్తున్న అభ్యర్థి
శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావునే
గెలిపించండి.
మే 3న జేశమంతటా అధికారులకు, నిరుద్యోగానికి, ఉద్యోగుల, కార్మిక, కర్షక సమస్యలపైన, నేటి ప్రజానీకం ఆర్థిక సతమతులపై ప్రభుత్వవిధానాన్ని బట్టబయలు చేసేటందుకు, నిరసనగా, చేవ్యక్తంగా హర్తాలు, బందులు జరపాలని ఢిల్లీలో ఏఐసియల్ సమావేశములు 7 దినములు పిలుపునివ్వాయి. ఆ నాడు నిండుగా బహిరంగ సభలో ప్రసంగించి, దిగిదిగకముందే పోలీసులు శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు, అధ్యక్షుడు, బందరు ను అక్రమంగా నిర్బంధించి రాజమండ్రి జైలుకు పంపారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు. శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు దక్షిణ సర్కారు పట్టభద్రుల నియోజకవర్గంనుండి మా అభ్యర్థిగా పోటీ చేస్తున్న సందర్భంలో పట్టభద్రులందరికి తెలిసినదే ! అక్రమ నిర్బంధము మూలంగా ఆయన విరివిగా ప్రచారము చేసుకోకుండా ప్రభుత్వం చేసింది. ఈ వాస్తవాన్ని పట్టభద్రులయిన దక్షిణసర్కారునియోజ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. ద్వాదశి: 1974 వ సం. మే 19 ఆదివారం ఆది: బ. ద్వాదశి: ఉ. 6.51, రేవతి: ఉ. 10.05, వర్జ్యం: లేదు.

1974 వ సం. మే 20 సోమవారం సోమ: బ. త్రయోదశి: ఉ. 5.49, చతుర్దశి: తె. 4.11, అశ్విని: ఉ. 9.42 వర్జ్యం: ఉ. 5.46 మొదలు 7.20 వరకు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒకులేయని యొసరించిన
నరవర యధ్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
వరాయణము పరమ ధర్మవధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. ద్వాదశి:
ఆదివారం

ప్రస్తుత కర్తవ్యం

రైల్వే సమ్మెని గురించి తమలో సమాలోచనలు జరుపటానికి ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి నిరాకరించినందుకు ప్రతిపక్షాల నాయకులు కొందరు తమ విచారాన్ని వెలిబుచ్చారు. వారి విచారాన్ని వెలిబుచ్చటానికి జరిగిన సమావేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పాలుగొనక పోవటం గమనించతగిన విషయం. సమావేశానికి ఆహ్వానింపబడిన భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా తమకి ఇంకేదో పని ఉండటంవలన రాలేక పోయామన్నారు. అయితే సమావేశంలో జరిగినదంతా తమకి సమ్మతమే అని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న పార్టీకి తగ్గరగా ఉంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ వైఖరిని అర్థం చేసుకొన వచ్చు కాని సమ్మెని నిర్వహించే వారూ, రైల్వేలని నిర్వహించే వారూ ముందు కలుసుకుని సమ్మెని నిలుపటానికి తగిన ప్రయత్నాలు చెయ్యటం ఎంతో అవసరం అని పిస్తుంది. రైలుబళ్ళు సక్రమంగా నడవక పోవటంవలన దేశం అంతా నష్టపోతోంది కనుక తక్కిన వారందరితో బాటు ప్రతిపక్షాల నాయకులు కూడా తమ ఆందోళన ని ప్రకటించటంలో, తమకి తోచిన సహకారాన్ని ఇవ్వటానికి సిద్ధపడటంలో ఆశ్చర్యం లేదు. రైల్వే సమ్మె ప్రతిపక్షాల వారికి ప్రభుత్వానికీ మధ్య ఘర్షణకి ఒక చిహ్నం కావటం మాత్రం మంచిది కాదు. ఎవరితోనయినా చర్చలు జరుపటానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపించటంవలన అధికారంలో ఉన్నవారికి నష్టమేమీ కలుగదు. నిర్బంధంలో ఉన్న కార్మిక నాయకులతో కూడా చర్చలు కొనసాగవచ్చు. సమ్మె కేవలం కొందరు అధికారులకీ, ఉద్యోగులకీ పరిమితమయి ఉన్న వ్యవహారం కాదు, ఇంత దాకా వెలువడిన సమాచారాన్ని బట్టి త్వరలోనే అధికారులు ఎన్నో ముఖ్యమయిన రైలు బళ్ళని మామూలు పద్ధతిలో నడిచేట్టు చెయ్యగలరని ఊహించవలసి వస్తోంది. దీనిని గుర్తించి సమ్మె నడిపేవారు తమ పంతాలని కొంత వరకయినా వదులు కున్నట్లయితే అధికార వర్గాలవారు కూడా కొంత సహృద్భావాన్ని ప్రకటించవచ్చు.

పాకిస్తాన్‌తో సంబంధాలు: శ్రీమతి గాంధి వివరణ

న్యూఢిల్లీ, మే 18 : భారతతో దవుత్య సంబంధాలను నెలకొలుపుతూ పునరుద్ధరించుకోవాలని పాకిస్తాన్ కోరుతున్నట్టు పీకింగ్‌లో శ్రీ భుట్టో చేసిన ప్రకటనను గురించి ఉత్సాహంగా చెప్పదగినదేమీ లేదన్న భావాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ వ్యక్తంచేశారు. ఒకదానికొకటి పొంతనంలేని ప్రకటనలు అనేకం జరిగివుండడాన్నికూడా ఉదాహరించారు. భారత్‌కు సంబంధించినంతవరకు సిమ్లా ప్రకటన ప్రకారం ఉపఖండంలో వాస్తవమైన సమైక్యత, సహకారం, స్నేహసంబంధాలను కోరుతున్నదని ప్రధాని శ్రీమతి గాంధి స్పష్టం చేశారు.

భారత—పాక్‌ల మధ్య ప్రయాణాలు వార్తా సౌకర్యాల పునరుద్ధరణకు సంబంధించిన చర్చలు త్వరలో ప్రారంభం కావడాన్ని గురించి విలేకరుల ప్రశ్నలకు జవాబు సమాధానమిస్తూ లాంఛనప్రాయంగా దవుత్య సంబంధాలను కలిగి వుండడంకంటే నిజమైన సుహృద్భావాన్ని పెంపొందజేయడం ముఖ్యమన్నారు. ఉదాహరణకు చైనాతో భారత దవుత్య సంబంధాలు విచ్ఛిన్నం కాలేదని, లాంఛన ప్రాయంగా ఆ సంబంధాలుకలవు కాని అందువల్ల ఉభయ దేశాలు సజావుగా మాత్రమే వ్యవహరించడానికి అది లోబడజేయదన్నారు.

—— :o: ——

మరికొన్ని పాసింజర్ రైలుబండ్ల రాకపోకలు

విజయవాడ, మే 18 : 19వ తేదీ నుండి ఈ దిగువ తెలిసిన ప్రయాణికుల రైలుబండ్ల రాకపోకలు సాగిస్తాయని రైల్వే అధికారులు తెలియ జేస్తున్నారు.

హైదరాబాదు—నాగపూర్ పాసింజరు, కృష్ణదేవులు—గుడివాడ పాసింజరు, సర్పారుపేట—వాల్తేరు పాసింజరు, భీమవరం—గుడివాడ పాసింజరు, గుంటూరు—మచిలీపట్నం పాసింజరు, తెనాలి—గుంటూరు పాసింజరు, గుంటూరు—రేపల్లె పాసింజరు, గుంటూరు—తెనాలి పాసింజరు, నెల్లూరు — బుచ్చిరెడ్డి పాసింజరు, పూర్ణయ్యపేట—కొలాంబ్ పాసింజరు, పాల్నీ—మీరాజ పాసింజరు లోండా—మీరాజ మధ్య సికిందరాబాద్—పూనా పాసింజరు 18వ తేదీ నుండి రాకపోకలు సాగిస్తుంది.

వెండి, బంగారం ధరలు

మే 18:

బొంబాయి మార్కెట్		
వెండి కిలో	రు.	1325—00
బంగారం	రు.	536—00
కలకత్తా మార్కెట్		
వెండి కిలో	రు.	1255—00

రైల్వే సమ్మెపై ప్రధానితో చర్చకు ప్రతిపక్ష నాయకుల యత్నం విఫలం : శ్రీమతి గాంధి వైఖరి పట్ల విచారం

న్యూఢిల్లీ, మే 18 : రైల్వే సమ్మెపై చర్చించడానికి సమావేశాన్ని కోరుతూ తాముచేసిన అభ్యర్థనకు ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పట్టించుకోనందుకు విచారం కలుగుతున్నదని పార్లమెంటులోని ప్రతిపక్షాల నాయకులు నిన్న విచారం వ్యక్తం చేశారు.

మే 17 వ తేదీన ప్రధాన మంత్రితో సమావేశమయ్యే వీలులేదని నిన్న మధ్యాహ్నం తమకు తెలియజేయబడిందనీ, 18 వ తేదీన అంటూ ఆ సమావేశం నిర్వహించయ్యే మాట అందలేదనీ ప్రతిపక్ష నాయకులు నేటి సాయంత్రం సమావేశమై జారీచేసిన ఒక ప్రకటనలో తెల్పారు.

ఈ పరిణామం పట్ల సమావేశం విచారం వెల్లడిస్తూ, గతంలో ఇలాంటి సందర్భాలు ఎప్పుడూ సంభవించలేదనీ, ప్రజాస్వామ్య ప్రమాణాలను పటిష్టం చేయడానికి ఇది తోడ్పడదని భావించింది.

ఇంత తీవ్ర సంక్షోభంలో కూడా పరిష్కార సాధనకు అనువైన వాతావరణం సృష్టించబడక పోతున్నందుకు నాయకులు ప్రత్యేకించి విచారం వ్యక్తం చేశారు.

సమ్మె పరిస్థితి గూర్చి చర్చించటానికి ప్రతిపక్ష నాయకులు నిన్న ప్రధాన మంత్రిని కలుసుకోవాలని పార్లమెంటులోని ప్రతిపక్షాలు మొన్నరాత్రి సమావేశంలో నిర్ణయించారు. ఈ నిర్ణయం ప్రాతిపదికగా శ్రీమతి గాంధితో నేడు సమావేశం కావాలని ప్రతిపక్ష నాయకులు కోరుతున్నట్లు ప్రధాన మంత్రి కార్యాలయానికి వెంటనే తెలియజేయడం జరిగింది.

ఈ లోగా రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రధాన మంత్రిని కలుసుకుని సమాలోచనలు జరిపారు.

సమ్మె పరిస్థితిని సమీక్షించడానికి కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం ఈ ఉదయం సమావేశమైంది.

నిన్న జరిగిన ప్రతిపక్ష నాయకుల సమావేశానికి శ్రీయుతులు శ్యామ్‌లాల్ యాదవ్ బి. కె. డి., డి. పి. తెంగడి జనసంఘం, జగన్నాథరావు జోషి జనసంఘం, ఇరా సెజియన్ డి. ఎం. కె., సుబ్రమణియన్ సి. పి., దిగ్విజయనారాయణ్‌సింగ్ సంస్థాకాంగ్రెసు, టి. కె. శ్రీనివాసన్ డి. ఎం. కె., త్రిదిబ్ చౌధరి ఆర్. ఎస్. పి., ఎస్. ఎస్. మిశ్రా సంస్థా కాంగ్రెసు, సమర్ ముఖర్జీ సి. పి. ఐ. ఎం, సుబ్రమణియన్ ఎస్. పి., రాజనారాయణ్ ఎస్. ఎస్. పి., హోజరయ్యారు. సి. పి. ఐ. నాయకుడు శ్రీ భూపేశ్‌గుప్తా నిన్నటి సమావేశానికి హాజరయ్యారుగాని నేటి సమావేశానికి రాలేదు.

శ్రీ గుప్తా ఎందుకు రాలేదని అడుగగా, ఆయన మరొక కార్యక్రమానికి హాజరు కావలసి ఉండి, నిన్న సమావేశానికి రాలేదని శ్రీ బండారతే చెప్పారు.

ప్రకటన ముసాయిదాను శ్రీ గుప్తాకు చెంతి పాన్‌లో చదివి వినిపించడం జరిగిందనీ, ఆయన ఆ ప్రకటనలోని భావాలను ఆమోదించారనీ కూడా తెల్పారు.

అయినప్పటికీ దీనివల్ల వివాదం పరిష్కారం కాకు రాబట్టి ప్రకటన అవసరమని శ్రీ గుప్తా భావించారన్నారు.

కేంద్రం వైఖరి : గోరే వ్యాఖ్య

బొంబాయి, మే 18 : దేశ వ్యాప్తంగా కొనసాగుతున్న రైల్వే కార్మికుల సమ్మెను అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం స్థిరసంకల్పంతో ఉన్నట్లుగా కనిపిస్తున్నదని సోషలిస్టు ఎం. పి. శ్రీ ఎస్. ఎ. గోరే నిన్న ఇక్కడ అన్నారు.

"రోజులు గడుస్తున్నకొద్దీ కేంద్ర ప్రభుత్వం రైల్వే కార్మికుల న్యాయమైన కోరికలను పెడచెవిన పెడుతున్నట్లుగా కనిపిస్తున్నది" అని శ్రీ గోరే నేడు విలేకరులకు జారీ చేసిన ఒక ప్రకటనలో తెల్పారు.

రైల్వే ఉద్యోగులు గత నెలలో చేసిన పని కైనా కేంద్ర ప్రభుత్వం న్యాయబుద్ధితో వేతనాలు చెల్లించగలదని ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ సహా ఆరు రాష్ట్రాలలో పంటల భీమా

న్యూఢిల్లీ, మే 18 : దేశంలో కొన్నివిధిక చేసిన పంటలలో పంటల భీమా పథకం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఆరు రాష్ట్రాలలో ప్రత్తి, వేరుసెనగ జరు పంటల భీమా పథకాలను చేబూనవలసిందిగా సాధారణ భీమా కార్పొరేషన్ కోరారు.

చేయకు సీరాలను చేసిన బలం వగైరాల ఆధారంగా కొంతస్థాయి పంటకు హామీ ఉంటుందని అధికార ప్రకటన పేర్కొన్నది.

మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక పశ్చిమ బెంగాల్ లలో మొదటి దశలో పంటల భీమా ప్రవేశపెడతారు.

హుబ్లీలో 20 మంది బర్తరఫ్

హుబ్లి, మే 18 : ఇక్కడి రైల్వేవర్క్‌షాప్‌లో నిన్న మరి 20 మంది పనివారిని బర్తరఫ్ చేశారు. హుబ్లీలో బర్తరఫ్ చేసిన వారిసంఖ్య 36కు చేరింది.

తెలుగు ఎందుకు తీసుకోరు?

ఆర్యా, 9—5—74న ఆంధ్రపత్రిక దినపత్రికలో ప్రచురించిన లేఖ చదివిన తరువాత ఈలేఖ వ్రాయకుండా ఉండలేక పోయాను. ఇప్పుడు బోధనా భాష అంతా గ్రాంథిక భాషలోనే జరుగుతున్నది. అది పండితులకు చక్కని పాఠం బనాసికి ఆర్థంగాదు. ఏ భాషనైనా పండిత, పామర జనానికి అందరికీ అర్థమయినప్పుడే ఆ భాష అభివృద్ధి నొందుతుంది. మీరు ప్రచురించిన లేఖలో లేఖకుడు బోధనా భాష పామర జనానికి అర్థమయితే చదువుకునేవారికి చదువురానివారికి తేడా లేదన్నారు? ఇంగ్లీషు భాష అభివృద్ధిచెందటానికి కారణమేమిటి? ఆ భాష యొక్క సైలిని ఎప్పటికప్పుడు జనామరంజకముగా మార్చబట్టే ఇంత అభివృద్ధి చెంది ఆ పదాలు అన్నీ భాషలోకి చొరబడ్డాయి. పామర జనం కూడా ఇంగ్లీషు పదాలు నాడుతున్నారంటే ఆ భాష అభివృద్ధి పథం గుర్తించాలి! అంతేగాని ఆ భాషకు విలువ తగ్గలేదే?

తెలుగుగడ్డపై జన్మించి, తెలుగునూ ఉగ్గుపాలతో జీర్ణించుకున్న విద్యార్థి కూడా కాలేజీలో బోధనాభాషగా తెలుగునుకోరుట లేదు. ఇంగ్లీషునే కోరుకున్నారు. ఎందుచేత? గ్రాంథికములో వ్రాయబడ్డ తన మాతృభాషకన్న పరాయి భాష తేలిక అన్నిచేకదా? కుడితిలో బడ్డ ఎలుకలా, గ్రాంథికంలోకి కొట్టుకుంటున్న విద్యార్థి లోకానికి వ్యవహారిక భాషలో విద్యాబోధన అన్నది ఒక ఆశాపథం. ఇటువంటి సమయంలో వ్యవహారిక భాషను అభివృద్ధి చేయాలనే ప్రయత్నంలోనున్న లక్ష్మణరెడ్డి గారివంటి వారిని విమర్శించుట ఇటువంటి విమర్శకులకే చెల్లుతుంది.

తెలుగు లెక్చరర్లు మీద విద్యార్థులకు గౌరవం అంతంతమాత్రంగానే ఉంది. ఇక వ్యవహారిక భాషలో బోధన జరిగితే లెక్చరర్లకు అసలు గౌరవమే ఉండదని లేఖకులు వ్రాశారు. గౌరవం అనేది వ్యక్తినిబట్టే వస్తుందిగని భాషను బట్టికాదు.

లక్ష్మణరెడ్డిగారు తెలుగుసీనియర్ లెక్చరరు అయిఉండికూడా "వ్యవహారికంలో విద్యాబోధన"ను సమర్థిస్తూ, లేఖ వ్రాయటం హర్షాస్పదం అని వ్రాశారు. తెలుగుభాషా బోధకులు కాబట్టే ఆ మాత్రం పీరు శ్రద్ధతో తమ చిత్రపు ఒకరోజు ప్రదర్శనా సమాచార ద్వారా ఈ మహా పీరుని తతితల అగ్రేసర అనుచరుల చిత్రపు ప్రతిష్టాపన హైద్రాబాద్, మద్రాసు రాజధానులలో నిర్మించేట్లు చర్య తీసుకొనవలసినదిగా కోరుచున్నాను. ఆయన దీనికి సమర్థుడు గనుక యీ సూచన శ్రద్ధగా యోచించగోర్తాను.

మంగెన గంగాధరరావు, ఖరగవరము, తణుకు తలూకా, ప.గో. జిల్లా

లేఖలు

ప్రజా సమస్యలు అర్థం చేసికొని కృషి చేయగలరుగుచున్నారు.

ఉయ్యూరు సింబిరెడ్డి, కమ్యూనిటీ హాలుపక్క, తేలప్రోలు, కృ.జి.

శ్రీ రెడ్డిని నిలబెట్టాలి

ఆర్యా, కిందటిసారి జరిగిన ఎన్నికలలో పోటీచేసి బూరా తక్కువ ఓట్లతో ఓడిపోయిన శ్రీ నీలం సంజీవరెడ్డిగారిని ఈ సారియైనా శ్రీమతి గాంధిగారు కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబెట్టగల్గి నాలా అవసరం. వారు తప్పక నెగ్గగలరుకూడా. కాక, రెండు కాంగ్రెస్‌లలోని కొంత మంది పెద్దలు, ప్రస్తుతం దేశం ఎదుర్కొనుచున్న అనేక సమస్యలను ఎదుర్కొనగల సమర్థుడయిన క్రమశిక్షణతో గల శ్రీ రెడ్డిగారి సేవలను ఇండియాకు అంకితము చేయగలందులకు ఈ సారి ఆయనా వారికి అవకాశం కలిగించగలరని కాంగ్రెస్‌లోని పెద్దలందరికి మనస్ఫూర్తిగా కోరుచున్నాను.

ఎన్. నరసింగరావు, ప్రసిడెంటు. వెలుగోడు మండల కాంగ్రెస్ కమిటీ, వెలుగోడు, కర్నూలు జిల్లా.

అల్లూరి సీతారామరాజు విగ్రహ ప్రతిష్టాపన

ఆర్యా, చత్రపతి వీరశివాజి విగ్రహ ప్రతిష్టాపన హైద్రాబాదులో జరుపుటకు కలు పెద్దలచే ఒక కమిటీ ఏర్పడినట్లు గత పేపర్లలో ప్రచురించియున్నారు. ఇది మిగుల సంతోషనీయము.

ఆంధ్రుల ఏకైక విప్లవ యోధుడు అయిన శ్రీసీతారామరాజు విగ్రహ ప్రతిష్టాపన ఎప్పటికీ నిర్మింపబడకుండుట ఎంతో విచారించవల్సిన విషయము.

నేతాజి, తిలక్, టాగూర్, అన్నా దురై, సుబ్రహ్మణ్యభారతి మొ. నాయకులను దేశ పెద్దలూ గౌరవించుచున్నారు. మనము విప్లవాలకై నిర్వీర్యమైన జాతివారిగా నిలిచియున్నామన్నించు చున్నది.

సినీనటులు కృష్ణ యీవీరుని పేరిట యింత కాలమునకు చిత్రము నిర్మించి తెలుగు ప్రజల కందించినందుకు ప్రభుత్వము కన్నా ముందు వీరికి మనము మన అభినందనలు తెల్పవలసి యున్నది.

విధేయులయిన సిబ్బందికి వాగ్దానాల అమలు: రైల్వేమంత్రి ఆదేశం

న్యూఢిల్లీ, మే 18 : ఉద్యోగులు ఉద్వేగ పోరాటంలో చేయవలసిన పనులు పూర్తిచేసి నిరసనలయిన సమస్యలకి పరిష్కారం చూపించి ఉద్యోగులు తమ తమ విధులకు హాజరయినట్లయితే వారికి రైల్వే మంత్రి శ్రీ మిశ్రా లభేశం యిస్తారని.

విధేయులయిన పనివారికి చేసిన వాగ్దానాల నెరవేర్చడానికి లక్ష్యపెట్టకుండా నిర్లక్ష్యాలు తీసుకొనబడింది అయిన కొందరు.

మ్యూజిక్ కన్జర్వేటరీ, ఇతర సమస్యలు పరిష్కరించి, వారికి సర్వీసు పెంచడం, పదోన్నతి ఇవ్వడం, పనివారికి రైల్వే క్వార్టర్లు కేటాయించడానికి రైల్వే మంత్రి శ్రీ మిశ్రా లభేశం యిస్తారు.

రుచికి! సువాసనకు!!
తిరుమల
పరిమళ
వక్కపొడినే
ఎల్లప్పుడు వాడండి
తయారుచేయువారు:
తిరుమల నటరాజర్ మాన్యుఫాక్చరింగ్ కో
మచిలీపట్నం-1

సెక్సుహాస్పటల్
దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రతించండి!
డా. A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.M.F.U(CEYLON) R.A.M.P
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ 2 (A.P)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పి. డబ్ల్యు. డి., భవన రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు నెం. 5/43/74-75 తేది 4—5—74

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్సమ్ కాంట్రాక్టు నిర్వహించే జూనియర్ టెండరింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి, భవన రహదార్ల శాఖ, కాకినాడ వారిచే సీలువేసిన టెండర్లు, ఆంధ్రప్రదేశ్, పి. డబ్ల్యు. డి. లో నమోదుచేయబడి మరి కెటరుగా నుదహరించబడిన తరగతికి చెందిన కంట్రాక్టర్లు, మరియు సెంటిన కంటెనిల వద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు ది. 19—6—1974 తేది సాయంత్రము 3—00 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్రమ నెంబరు	పని పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము చలాను లేక డిమాండ్ డ్రాఫ్టు	బ్యాంకు గ్యారంటీ	టెండరు పత్రాలు అమ్మే తేదీ	టెండరు పత్రాలు అమ్మే చివరి తేదీ
1.	రాజమండ్రి, పాదలాడ రోడ్డు కి. మీ. 35 నుండి 49వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట	రూ. 3600	రూ. 2400	రూ. 51-50 పై	9 మధ్యాహ్నము
2.	అమలాపురం బొబ్బర్లంక రోడ్డులో అమలాపురం ముక్కామల నుండి బి.టి. రెన్యూవల్ కోట్ వేయుటకు.	రూ. 1400	రూ. 950	రూ. 51-50 పై	9 మధ్యాహ్నము

(2) టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను ది 7—6—1974 తేదీవరకు తీసుకొనబడును.

(3) టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో "882 పి. డబ్ల్యు. రెమి టెన్సెస్, 111 అదర్ రెమిటెన్సెస్" జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారు ఖాతాకు జమచేసి, చలాను, రిజిస్ట్రేషన్ తాలూకు ధృవ పత్రములు నకలుతో కూడా పంపవలెను. క్రమచేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టలు ఆర్డర్లుకాని పై సుదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి పేర జమకట్టి, జతపరిచినవూ ఆమోదించబడును.

(4) టెండరు పత్రముల కొరకు దరఖాస్తు ది. 7—6—1974 లోగా పంపిన వారికి ది. 12—6—1974 తేదీనుండి ఆఫీసు పనివేళలు దినములలో గం 10—30 నుండి సాయంత్రము 5 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి, భవన రహదార్ల శాఖ, కాకినాడ వారి ఆఫీసులో టెండరు పత్రములు అభ్యమగును. టెండరు పత్రములు పోస్టుద్వారా పొందగోరువారు అప్లికేషన్‌తోపాటు 25 సెం. మీ × 40 సెం. మీ. సైజు ఖాళీకవరు పైనరియగు స్టాంపులు అంటించి చిరునామావ్రాసి, జతపరచినచో పంపబడును. పొమ్మలో పంపిన టెండరు పత్రములు ఏ కారణము చేతనైననూ చేరకపోయిననూ లేక ఆలస్యమైననూ సూపరింటెండింగు ఇంజనీరువారికి ఎట్టిబాధ్యత లేదు.

(5) సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణము నైననూ తెలుప నవసరము లేక యే టెండరునైననూ తిరస్కరించుటకు అధికారము పొందియున్నారు.

(6) ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమచేసిన సొమ్ము వాపసు చేయబడదు.

టి. కృష్ణమూర్తి,
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
భవన రహదార్ల శాఖ, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వేలంపాట నోటీసు

విశాఖపట్నంజిల్లా ఫారెస్టు డివిజను

విశాఖపట్నంజిల్లా ఫారెస్టు డివిజనులోని పుష్కల కూపులను, పోల్ మరియు స్మాల్ టింబరు కూపులను, ఇతర అటవీ ఫలసాయము పరుగుడు కూపు, పోడు ప్రాంతములలో జమపరచిన నానాజాతి కలప మరియు టేకు తోటలను డిస్పోజు చేయగా జమపడిన కలపను తేది 27—5—74 పురదలాం 11 గంటలకు (విశాఖపట్నంజిల్లా, ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయమునందు (శ్రీ విశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారిచేతగాని, వారి అనుమతి పొందిన మరియే యితర ఆఫీసరు వారిచేతగాని, బహిరంగముగా వేలము వేయబడును.

పైవిరు వేలము యొక్క నియమములు (శ్రీవిశాఖపట్నం జిల్లా ఫారెస్టు ఆఫీసరు వారి కార్యాలయమునందు గాని, తదుపబంధమైన రేంజి కార్యాలయములందుగాని పోస్టుద్వారా చేరి స్వీకరించుగాని గాని కార్యాలయములు పని చేయువేళలలో సంప్రదించవచ్చును.

(సం) సి. వేణుగోపాల్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు,
విశాఖపట్నం.

కావలెను

వెంటనే ఒక స్టెనోగ్రాఫరు కావలెను. తేది 1.5.1974 నాటికి అభ్యర్థులవయసు 27 సం. లకు లోపుగా వుండి, స్పీడ్ టైపింగ్ హయ్యర్ గ్రేడు, షార్ట్‌హాండ్ లోయర్ గ్రేడు పరీక్షలు పుత్తర్వులై యుండవలెను. అనుభవం గల గ్రాడ్యుయేట్లకు, నురుగైనవారికి ప్రాధాన్యత యివ్వబడును. అర్హతలు, అనుభవము, కోరుకున్న వేతనము వగైరా వివరములతో సంతకాలు గల విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్స్ లిమిటెడ్, విజయవాడ వారికి 30.5.1974 తేదీలోగా పంపవలెను.

కీళ్ల రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము
పరిటీజం (బుజ్జి) హార్నియా మూత్రవ్యాధులు అచ్చటివారి మంచి బలహీనతచే అంగము నిస్సత్తువై అవసరాలనందు అసంతృప్తి, శుక్రనష్టము, నపుంసకత్వము ఆపరేషన్ లేకుండా చేయబడును.
స్వయంగా రండి.
శ్రీ బాలాజీ వైద్యశాల, డా. దేవర
టి. వి. రోడ్, పోస్ట్: 551, తెనాలి
బ్రాంచ్: 9డి, శివాజీస్ట్రీట్, మద్రాస్—17

వి. శాంతారాం ప్రొడక్షన్స్
"పింజర"
విజయరిలీజు

అంధ పవిత్ర వారు! తిన చదువండి!

హోమియోపతి
హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు:—
Indian Homoeopathy Institute,
Kumbakonam - 612001.

మే 23 విడుదల!

ప్రేమించిన సోదర సోదరీ మణులకు నా మనవి!
ఇష్టంలేని పెళ్ళి!
కిష్టయ్యా నేను ప్రేమించుకున్నాం! కాని ఆర్థిక పాస్తులు లేని, అతనితో వియ్యానికి మా అమ్మ అభ్యంతరం చెప్పింది. అతనిలో వున్న మురళీ గానంతో గొప్పవాడై తిరిగి రావాలనీ, అంతవరకూ ఎదురు చూస్తూ వుంటానని మాటిచ్చి, నేనే అతన్ని హైద్రాబాద్ పంపించాను. కాని ఇంతలోనే విడుగుపాటులా మా అమ్మ మేనమామా కతిని రేడియో ఆఫీసర్ రమేష్‌తో నా పెళ్ళి నిశ్చయం చేశారు. ఇష్టంలేని ఈ పెళ్ళి చేసుకొని నేనేం కావాలి? మీరే చెప్పండి.... ఇట్లు మీ రాధ
[కె. శి. లీలారాణి]

యం.యస్.యస్ సమర్పించు
కరిగిపోయిన కాలం
దర్శకత్వం: మంగళపల్లి రంగారావు, సంగీతం: రాజు, గుణధారరావు
కె. శి. లీలారాణి నటించిన ఆఖరి చిత్రం!

వైజాగ్ అండ్ శ్రీకాకుళం: శ్రీ వెంకటరమణా ఫిల్మ్స్, శ్రీకాకుళం, కూర్పు గోదావరిజిల్లా: శ్రీ విజయలక్ష్మి పిక్చర్స్, కాకినాడ. కృష్ణా: అరుణోదయా ఫిలిం, విజయవాడ, గుంటూరు అండ్ నెల్లూరు: చిత్రభారతి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, విజయవాడ. కర్నూలు, బళ్ళారి, అనంతపురం: శ్రీనివాస ఫిలిం, గుంతకల్లు.

'ఫిన్స్' ఎగ్ పౌడర్ (సంపూర్ణ కోడిగుడ్డు పొడి)!!
మీరే తయారుచేయుచుండే "ఫిన్స్" ఎగ్ పౌడర్, అల్బుమిన్ పౌడర్, యోక్ పౌడర్, మీగతా మా తయారీలు ఆంధ్రప్రదేశ్, కర్నాటక & తమిళనాడు రాష్ట్రాలకు
ఫ్రిడ్ లింక్స్ — "సౌమ్య మహల్" ఎంబెడ్డా పురం — 2 విజయవాడ — 520010 (ఆంధ్రప్రదేశ్) వారిని మా డీలర్ నియమించబడినారని సంతోషపూర్వకముగా తెలియపరచుచున్నాము.
ఫుడ్స్ & ఇన్స్ లిమిటెడ్.
దేవనార్, సియాన్—ఘాట్‌కోపర్, బొంబాయి-88.

అంతర్జాతీయ స్థాయి కుస్తీ పోటీలు
భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రపంచ ఛాంపియన్‌షిప్ పోటీలు. రష్యా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, పోలండ్, భారత దేశాలకు చెందిన గ్రీకో రోమన్ మధ్య ప్రపంచస్థాయి కుస్తీ పోటీలు. సౌందర్యం, దేహదారుఢ్యం. వేర్పాటివాదం కలిగిన ఈ గ్రీకో రోమన్ మధ్య జరిగే ఈ పోటీలు తప్పక చూడండి.
హైదరాబాదు లాల్‌బహదూర్ స్టేడియంలో 23,25,26 మే 1974
గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో 24మే1974 సా. 7గంటలకు
టిక్కెట్లు :— రు 20/-- 10/-- 5/-- 3/--.
టిక్కెట్లు దొరుకుచోటు: బ్రహ్మానందరెడ్డి స్టేడియం గుంటూరు, ఫోన్: 21951. లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాదు. ఫోన్: 33677, 35149
ఆర్గనైజరు: శ్రీ డి. ఎన్. రెడ్డి, IV 0.34 లాల్‌బహదూర్ స్టేడియం.

తప్పక చూడండి!!

వైజాగ్	— దసపల్లా చిత్రాలయ	కర్నూలు	— రసపిక్చర్ పాలెస్
కాకినాడ	— సినిమా మెజిస్టిక్	కడప	— శ్రీనివాస్
రాజమండ్రి	— మినర్వా	రాయచేడు	— పద్మ
భీమవరం	— మారుతి	తిరుపతి చిత్రం	
గుడివాడ	— గౌరీశంకర్	విజయవాడ	— సరస్వతి
గుంటూరు	— శేషమహల్	తెనాలి	— గెంబుటీ
మండపేట	— విజయ మహల్	శ్రీకాకుళం	— ఆంజనేయ



ఇల్లు కావలెను

విజయవాడలో లేదా తెనాలిలో నిడ్యుద్దీపాలు, నీళ్ళు వగైరా ప్రాథమిక సౌకర్యాలు ఉన్న ఖాళీ ఇల్లు కొనుటకు కావలెను. గరిష్ఠం రు. 15 వేలు. సంతరి లక్షిత సిద్ధముగా ఉన్నారు — వి. ఎస్ అ_ని 35, ఆర్కుమ్ సిటి, సం ప్రా... 600001 కి వివరముగా వ్రాయగలరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారికార్యాలయము, ప్రజాపనులశాఖ, రహదార్లు మరియు భవనముల శాఖ, కాకినాడ.

చిట్ టెండరు నోటీసు

నెం. 1 (హెచ్ డి) 74 ది 30.4.74

ఈ కార్యాలయమునుండి చిట్ టెండరు నోటీసు నెం. 1 (హెచ్. డి.) 74 తే. 2—4—74 కు 1974—75 వ సంవత్సరమునకు, ప్రభుత్వరహదార్లకు, మరమ్మత్తు పనులకు ది. 10—5—74 తే. మధ్యాహ్నము 3 గం. లవరకు టెండర్లు తీసికొనబడునని చెప్పబడిన ప్రకటనకు సవరణ.

సవరణ:—

పై నోటీసులో ప్రచురించిన టెండర్లు తీసికొనుటకు నిర్ణయించిన గడువు ది. 10—5—74 తేదీ నుండి ది. 29.5.74 తేదీకి మార్చడమైనది.

టెండరు ఫారములు ది. 23.5.74 నుండి ది. 28—5—74 తే. వరకు పొందవచ్చును.

పదరు టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు ఎట్టి పరిస్థితులలోను, పదరు టెండరు షెడ్యూల్సు ఖరీదు చెల్లించిన (ట్రెజరీ చలానాలో జమకట్టి) ది. 22.5.74 తేదీ సాయంత్రము 5 గం. లోపున చేరునట్లు పంపవలెను.

మిగిలిన అన్ని షరతులు మార్చబడలేదు.

సం. టి. రాజారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
రహదార్లు భవనములశాఖ,
కాకినాడ.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada.
Phones: 75667 & 75226.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 20

Applications are invited for undermentioned posts. Age as on 1-1-1974 must be within the prescribed age limits but is relaxable for government servants except where otherwise specified. Upper age limit relaxable upto 45 years for certain categories of displaced persons from erstwhile East Pakistan, repatriates from Burma and Sri Lanka and for persons who migrated from East African countries of Kenya, Uganda and United Republic of Tanzania. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, Shahjahan Road, New Delhi-110011. Requests for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self-addressed unstamped envelopes for each post at least of size 23×10 cms., indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from erstwhile East Pakistan who migrated on or after 1-1-1964 but before 25-3-1971 and to repatriates from Burma and Sri Lanka who migrated on or after 1st June, 1966 and 1st November, 1964 respectively. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Embassy. If required, candidates must appear for personal interview. Closing date for receipt of applications with crossed Indian Postal Order for Rs. 8 (Rs. 2 for Scheduled Castes and Scheduled Tribes) 17th June, 1974 (1st July, 1974 for applicants from abroad and for those in the Andaman & Nicobar Islands and Lakshadweep). Treasury receipts not acceptable.

Post at S. No. 8 permanent but appointment on temporary basis. Posts at S. Nos. 6 and 7 temporary but likely to be made permanent. Posts at S. Nos. 1, 2, 3, 4, 5, 9 and 10 temporary but likely to continue indefinitely.

Posts at S. No. 7 reserved for Scheduled Tribes candidates, failing which reserved for Scheduled Castes candidates, and failing both, to be treated as unreserved.

1. Five Senior Scientific Officers, Grade II, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Tele-communication Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience on the following: "Design and development of Electronic Circuits."

2. Eight Senior Scientific Officers, Grade II, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in design and development of liquid rocket propulsion systems.

3. One Senior Scientific Officer, Grade II, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Mechanical Engineering/Instrumentation of a recognised university or equivalent. (ii) Two years' experience in fabrication of high precision mechanical components.

4. Nine Senior Scientific Officers, Grade II, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential: (i) *For all posts*: At least a second class degree in Tele-communication Engineering of a recognised university or equivalent. (ii) *For Category I (one post)*: About two years' experience in development of airborne equipment and antennae in UHF and microwave frequencies. *For Category II (five posts)*: About two years' experience in development of solid state electronic circuits for airborne applications. *For Category III (three posts)*: About two years' experience in development of UHF and microwave equipment for missiles and airborne applications.

5. Two Senior Scientific Officers, Grade II, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Mechanical Engineering of a recognised university or equivalent. (ii) About two years' experience in process planning and production control for batch production of precision components. *For Category II (one post)*: About two years' experience in tools and die design for injection moulding, compression moulding and pressure die casting.

6. Five Senior Scientific Officers, Grade II, Defence Research & Development Laboratory, Hyderabad, Research & Development Organisation, Ministry of Defence. Pay Rs. 400—40—800—50—950. Age preferably below 30 years. Qualifications essential (i) At least a second class degree in Mechanical/Aeronautical Engineering of a recognised university or equivalent. (ii) Two years' experience in design and development of solid propellant rocket motors.

7. Two Junior Naval Architects, Directorate General of Shipping, Bombay, Ministry of Shipping & Transport. Pay Rs. 590—30—830—35—900. Age limit 35 years. Qualifications essential (i) A degree in Naval Architecture of a recognised university or equivalent. (ii) Practical experience of a period of two years in repairs, construction and design of ships in ship-building or a ship-repairing yard. Any practical training carried out in ship-building or ship-repairing yard during the period of degree course may be included in this period.

8. One Lecturer, Delhi College of Engineering, Delhi Administration, Delhi. Pay Rs. 400—40—800—50—950. Age limit 35 years. Qualifications essential (i) At least second class M.Sc. degree in Physics of a recognised university or equivalent. (ii) At least three years' experience in teaching/research/development. *OR* Doctorate degree in Physics of a recognised university or equivalent.

9. One Senior Investigator, Planning Commission. Pay Rs. 650—30—740—35—880—EB—40—960 (revised). Age limit 30 years. Qualifications essential (i) Master's degree in Statistics/Mathematics or Economics (with Statistics) of a recognised university or equivalent. *Or* Degree of a recognised university with Mathematics/Statistics as a subject and two years' post-graduate training in Statistics at a recognised statistical institute. (ii) Experience of statistical work involving collection, compilation and interpretation of statistical data.

10. One Lecturer in Statistics & Demography, Jawaharlal Institute of Post-Graduate Medical Education & Research, Pondicherry, Directorate General of Health Services, Ministry of Health & Family Planning. Pay Rs. 530—30—650 (under revision). Age limit 35 years. Qualifications essential: Second class Master's degree in Statistics. *Or* Second class Master's degree in Mathematics with special paper in Statistics and having diploma/certificate in Demography of a recognised institution.

NATIONAL DEFENCE ACADEMY EXAMINATION, DECEMBER 1974

The Union Public Service Commission will hold a combined Army, Navy and Air Force Examination commencing on 17th December, 1974 for selection of candidates for admission to the National Defence Academy for 54th Course commencing in July 1975.

Age limits: Candidates must have been born not earlier than 2nd January, 1957 and not later than 1st July, 1959. These age limits can in no case be relaxed.

Qualification: Higher Secondary Examination or equivalent. Applications from candidates who have appeared or intend to appear at Higher Secondary or equivalent examination acceptable provisionally.

Full particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Dholpur House, New Delhi-110011, by remitting Re. 1 by money order or on cash payment at counter in Commission's office. Candidates must clearly state on money order coupons "National Defence Academy Examination, December 1974" and also give their names and full postal addresses in block letters. Postal orders or cheques or currency notes not acceptable in lieu of money orders. Full particulars and application forms also obtainable free from nearest Recruiting Office, Military Area/Sub-Area Headquarters or National Cadet Corps Units. Completed applications *must* reach Union Public Service Commission by 18th July, 1974 (29th July, 1974 for candidates residing abroad or in the Andaman & Nicobar Islands or in Lakshadweep).

disp 560(7)/74

వస్తోంది!

బి.నాగిరెడ్డి సమర్పించు
విజయా సురేష్ కంబైన్స్

ప్రేమనగర్

(హిందీ) ఈస్ట్‌మన్‌కలర్

PREM NAGAR प्रेम नगर

నిర్మాత: డి.రామానాయుడు
దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు
సంగీతం: ఎస్.డి.బర్మన్

వస్తున్నారు!

పల్లవీ ప్రొడక్షన్స్

అందరూ దొంగలే

ఈస్ట్‌మన్‌కలర్

నిర్మాత:
అక్కినేని ఆనందరావు
దర్శకుడు:
వి.బి.రాజేంద్రప్రసాద్ B.Sc.
మాటలు: ఆత్రేయ, భమిడిపాటి
సంగీతం: కె.వి.మహదేవన్
ఎడిటింగ్: ఎస్.వెంకటరత్నం M.A.
కళ: వల్లీ కృష్ణారావు



అన్నపూర్ణా ఫిలింస్ రిలీజ్

ANNAPURNA

అందరూ హర్షిస్తోన్న 25 వ రోజు!

ముగ్గురు అమ్మాయిలు

పోటీ!

ముచ్చటైన ప్రశ్నలకు మురిపించే బహుమతులు!

'ముగ్గురు అమ్మాయిలు' మోడల్ చీరలు పదిమందికి 10 బహుమతులు!

"ముగ్గురు అమ్మాయిలు" చిత్రాన్ని, కథను మెచ్చుకుంటూ అనేకమంది అభిమానులు మా యూనిట్‌కు ఉత్తరాల వర్షం కురిపిస్తున్నారు. ఈ సందర్భంలో మీ అందరి అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఈ 'ప్రశ్నావళి'ని ప్రకటిస్తున్నాం. మీకు నచ్చిన జవాబులను ఎ. బి. సి. లలో గుర్తించండి :

(1) నేటి సినిమాలలో కొత్తదనం కోరే ప్రేక్షకులకు ఈ చిత్రం —
(ఎ) పూర్తి తృప్తి కలిగించింది (బి) బాగుంది (సి) పర్వాలేదు

(2) కథ, చిత్రీకరణ, నటీనటుల సామర్థ్యంలలో ఈ చిత్రం —
(ఎ) విమర్శకు వీలుగా వుంది (బి) హర్షించదగినదిగా వుంది (సి) అద్వితీయంగా వుంది

(3) ఈ చిత్రంలోలాగే నిజజీవితంలో మీ కళ్ళముందు ఏదైనా దారుణం జరిగితే —
(ఎ) మనకెందుకని ఊరుకుంటారా? (బి) చాలా బాధ పడతారా? (సి) ప్రతిఘటిస్తారా?

(4) 'ముగ్గురమ్మాయిలు' చిత్రంపై మీ అభిప్రాయం ?
(ఎ) న్యూవేవ్ చిత్రం (బి) సంచలన చిత్రం (సి) సామాజిక ప్రతిబింబం

(5) ఈ చిత్రం అన్ని తరహాల ప్రేక్షకులలోను —
(ఎ) ఆలోచనలు రేకెత్తిస్తుంది (బి) సంచలనం కలిగిస్తుంది (సి) చైతన్యం రగిలిస్తుంది

(6) ఈ చిత్రం ముగింపు మీకు —
(ఎ) అనుకున్నట్లే వుంది (బి) అనుకోని విధంగా వుంది (సి) మామూలుగా వుంది

(7) ప్రతి మనిషిలోని కరుడుగట్టిన స్వార్థాన్ని బైటికి నెట్టితే సమాజానికి మంచి జరుగుతుందనే లక్ష్యమే ఈ చిత్రం! ఆ లక్ష్యం—
(ఎ) కొంతవరకు నెరవేరింది (బి) పూర్తిగా నెరవేరింది (సి) అలా జరగలేదు

(8) ఈ చిత్రం చూసిన తరువాత మీరేమనుకుంటున్నారు ?
(ఎ) మరోసారి చూడాలి (బి) చాలాసార్లు చూడాలి (సి) ఒక్కసారే తృప్తికరంగా వుంది.

నిబంధనలు :- (1) 19-5-74 నుండి 26-5-74 వరకు మాత్రమే ఈ చిత్రం చూసిన స్త్రీలు, పురుషులు కూడ ఈ పోటీకి అర్హులు (2) మీ జవాబులతోపాటు మీ సినిమా టిక్కెట్టు నెంబరు, మీ పేరు, అడ్రసు తెల్లకాగితంపై వ్రాసి, ఈ చిత్రం ప్రదర్శింపబడుచున్న థియేటర్‌కుగాని, (లక్ష్మీ పబ్లిసిటీస్, గాంధినగర్, విజయవాడ-3) ఈ చిరునామాకుగాని పంపవచ్చును. (3) బహుమతి గ్రహితల పేర్లు ప్రముఖ దినపత్రికలలో ప్రకటించగానే మీరు ఈ చిత్రం చూసిన థియేటర్‌లో మీ టిక్కెట్టు ముక్క చూపించి బహుమతి పొందవచ్చును.

నేడు/అఖిలాంధ్ర ప్రజాదరణతో
రజతోత్సవం జరుపుకొని

నేడు/రాష్ట్ర ప్రభుత్వ బహుమతినందుకొన్న
ఉత్తమ చిత్రం
కళాభిమానుల కోరికపై యీనెల 25 వ తేదీన
ఈదిగువ కేంద్రములలో విడుదల

శ్రీ దుర్గా కళామందిరం...విజయవాడ	బృందావన్ టాకీస్ ...మచిలీపట్నం
కల్పన థియేటర్ ... విజయనగరం	రత్నా టాకీస్ ... తెనాలి
సరస్వతిపిక్చర్ ప్యాలెస్... విశాఖపట్నం	సత్యనారాయణ టాకీస్... భీమవరం
అశోక్ మహల్ ... రాజమండ్రి	థియేటర్ కల్పన ... కాకినాడ

ఎన్.టి.ఆర్. ఎస్టేట్. ప్రొ యూనిట్ వారి

కోడలు

దర్శకత్వం దిద్దినకాపురం నిర్మాత
యోగానంద త్రివిక్రమరావు